


# జీడిమెట్లలో దారుణం

- 16 ఏళ్ల బాలిక, ప్రియుడి సహాయంతో తల్లి హత్య
- జీడిమెట్లలో కలకలం
- ఇన్‌స్టాగ్రామ్ పరిచయం.. ప్రాణాలు తీసింది
- 8 నెలల క్రితం పరిచయమైన ప్రియుడితో కలిసి హత్య
- ప్రేమకు అడ్డు అని భావించి తల్లిని హత్య చేసింది
- గొంతు నులిమి, సుత్తితో తలపై బలంగా మోదీ హత్య
- ఇద్దరు మైనర్లే





**కుత్బుల్లాపూర్ - జూన్ 24:(నవభూమి ప్రతినిధి)** కనిపెంచిన కన్నతల్లి అని చూడకుండా కూతురు ప్రియుడి,కలిసి దారుణానికి ఒడిగింది. తన ప్రియుడు అతని సోదరుడితో కలిసి హత్య చేసింది. ఈ దారుణానికి పాల్పడిన ముగ్గురూ మైనర్లే కావడం విశేషం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నగరశివారులోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ప్రియుడితో కలిసి కసాయి కూతురు కన్న తల్లి అని చూడకుండా ప్రియుడితో కలిసి హత్య చేయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఎల్బీనగర్‌లో నివాసముండే సట్ల అంజలీని తన ప్రియుడితో కలిసి గొంతు నులిమి, సుత్తితో తలపై కొట్టి కుమార్తె తేజశ్రీ ( 16 ) హత్య చేసింది. తన ప్రేమ వ్యవహారం ఇంట్లో తెలిసి తల్లి మందలించిందనే కోపంతో ఈ దారుణానికి పాల్పడింది. తేజశ్రీ తన ప్రియుడు పగిల్ల శివ(19), అతని తమ్ముడు పగిల్లా యశ్వంత్(18)తో కలిసి హత్యకు పాల్పడింది. కాగా తేజశ్రీ (16) పదవ తరగతి చదువుతోంది. 8 నెలల క్రితం ఇంస్ట్రోగ్రామ్ లో పరిచయమైన లవర్ బాయ్‌తో హత్య చేయించింది. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తుచేపట్టారు.

ఈ హత్యకు పాల్పడిన అ ఇద్దరు మైనర్లే కావడం గమనార్హం. ఈనెల 19న ఇంట్లో నుంచి మైనర్ బాలిక తేజశ్రీ ప్రియుడుతో ఏకాంతంగా గడిపేందుకు వెళ్లిపోయింది. దీంతో కూతురు కనిపించకపోవడంతో తల్లి అంజలి అల్లాడిపోయింది. పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనంతరం ప్రియుడు శివ మైనర్ బాలికను తీసుకొచ్చి పోలీసులకు అప్పగించాడు. దీంతో పోలీసులు శివకు నోటీసులు ఇచ్చి పంపించారు. ఈ క్రమంలోతమనువిడదీస్తున్నతల్లిని చంపేయాలని కుమార్తె తేజశ్రీ నిర్ణయించుకుంది. ప్రియుడు శివ, అతని సోదరుడి సహాయంతో చున్నీతో మెడను బిగించి హతమార్చాలని వారు ప్రయత్నించారు. అయితే అప్పటికి ఆమెకు ప్రాణం పోకపోవడంతో సుత్తి తలపై పలుమార్లు బలంగా మోదీ చంపినట్లు నిందితుల ఒప్పుకున్నా రు. తల్లిని హత్య చేసింది. తన ప్రేమకు తల్లి అడ్డొస్తోందనే కోపంతో తల్లిని హత్య చేసింది.

## సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే

# సియట్ లేఔట్



**కూకట్‌పల్లి, జూన్ 24 (నవభూమి ప్రతినిధి):** శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి మండలాల సరిహద్దులో గుట్టల బేగంపేట్, అల్లాపూర్ గ్రామాల మధ్య ఉన్న సున్నం చెరువు ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్‌టీఎల్) పరిధిలోనే సియట్ (ఎస్ఐఈటి) లేఔట్ ఉన్నదని హైడ్రా స్పష్టం చేసింది. గతంలో హెచ్ఎండీఏ జారీ చేసిన డ్రాఫ్ట్ లేఔట్‌ను కూడా ఇదే కారణంగా రద్దు చేసినట్లు గుర్తు చేసింది. అంతేగాక, జీహెచ్ఎంసీ ఇస్తున్న ఇంటి నిర్మాణ అనుమతులను కూడా రద్దు చేసినట్లు తెలిపింది. ఇలాంటి పరిస్థితుల్లో న్యాయం చేయాలంటూ లేఔట్ ప్లాట్ యజమానులు సోమవారం చేసిన ఆందోళనకు అర్థం లేదని హైడ్రా పేర్కొంది. చెరువు 32.60 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, ఇది 1975 సర్వే ఆఫ్ ఇండియా రికార్డుల్లోనూ, గ్రామ రికార్డుల్లోనూ స్పష్టంగా ఉన్నదని తెలిపింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఇరిగేషన్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ విభాగాలతో కలిసి హైడ్రా చేసిన సర్వేలో కూడా ఇదే నిజం బయటపడిందని పేర్కొంది. చెరువు ఎఫ్‌టీఎల్‌లో, నాలాలను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను ఉపేక్షించవద్దని కోర్టులు వరుసగా చెప్పిన తీర్పులను గుర్తు చేస్తూ.. ప్రస్తుతానికి ఆ లేఔట్‌లో ఎలాంటి నిర్మాణాలు జరగలేదని స్పష్టం చేసింది. ఖాళీగా ఉన్న ప్లాట్‌ల యజమానులు అర్హులై ఉంటే నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. చెరువు పునరుద్ధరణ పనులకు ఆటంకం కలిగించకూడదని, మీడియా కూడా ఈ విషయాన్ని గమనించాలని హైడ్రా విజ్ఞప్తి చేసింది.

# జూలై 9 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి: సిఐటియు

- చట్ట వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి
- కనీస వేతనం రూ. 26,000/ అమలు చేయాలి
- ఎం చంద్రశేఖర్ సీఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు






**కుత్బుల్లాపూర్ - జూన్ 24:(నవభూమి ప్రతినిధి)**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటారని మున్సిపల్ కమిషనర్ ను తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మిక వర్గం శతాబ్ద కాలంగా అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లోని 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదన్నారు. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టం అవుతుందని కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోతారు అన్నారు. కార్మిక శాఖ నిర్వీర్యం చేయబడుతుందని , అందువల్లనే కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు జులై 9 దేశవ్యాప్త సమ్మె చేయాలని నిర్ణయించార న్నారు. కావున కార్మికులందరూ జూలై 9 దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనిజయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు ఉద్యోగ భద్రత కల్పించి 8 గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు మున్సిపల్ కార్మికులందరికీ ఆదివారాలు పండుగలు సందర్భంగా అందరికి వర్తించేలా సెలవులు ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇల్లులు స్థలాలు కేటాయించాలన్నారు. పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందినీ నియమించాలని డిమాండ్ చేశారు. కార్మికులు పనిచేస్తున్న పని ప్రదేశాల్లో భద్రత కల్పించే దానికోసం ఎన్నిసార్లు విన్నవించిన పని భద్రత కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నారు. కార్మికులకు భద్రత కల్పించి ,పని ప్రదేశాల్లో ప్రమాదాలనీ నివారించాలన్నారు. ప్రమాదాల్లో గాయపడిన కార్మికులకు వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు జూన్ మాసంలో అందజేసే చీపుర్లు బట్టలు చెప్పులు కోట్లు సబ్బులు సకాలంలో అందజేయాలని గతంలో మాదిరిగా బట్టలు కుట్టించి ఇవ్వవలెనని లేదా బట్టలకు కుట్టుకూలీ ఇవ్వవలసిందిగా డిమాండ్ చేశారు. పే స్లిప్పులు కార్మికులందరికీ ఇచ్చే విధంగాచర్యలుచేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి పెంటయ్య, సత్యనారాయణ చేన్నయ్య ,గురవయ్య మహిపాల్ ,నరసింహ, నాగ శేషు, టి శ్రీను, బాలయ్య, శ్రీరాములు, కురుమూర్తి, బుజ్జమ్మ, ఎర్రమంజిలి, మమత, చిట్టి మరియు తదితర కార్మికులు పాల్గొన్నారు.

# మల్లంపేటలో హైడ్రా కూల్చివేత

- అక్రమంగా నిర్మించిన రోడ్డు కూల్చివేత
- స్థానికుల ఫిర్యాదుతో కదిలిన హైడ్రా
- మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రహారీ గోడ కూల్చివేత
- హైడ్రా అధికారులు వస్తుండడంతో హడలిపోతున్నా అక్రమణ దారులు





**కుత్బుల్లాపూర్ - జూన్ 24:(నవభూమి ప్రతినిధి):** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో నేటి మల్లం పేట లో హైరైజ్ బిల్డర్ 10 సంవత్సరాల క్రితం రోడ్డును ఆక్రమించి విల్లాలు నిర్మించడంతో విమర్శలు వచ్చాయి మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సమస్యను పట్టించుకోలేదు స్థానికులు కలిసి హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు మంగళవారం రోడ్డు అడ్డంగా నిర్మించిన ప్రహారీగోడను మున్సిపల్ సిబ్బందితో కలసి కూల్చివేశారు,మల్లంపేట కెవిఆర్ వెంచర్లో రోడ్డును ఆక్రమించి అక్రమనిర్మాణాలు చేపట్టడంతో ఫిర్యాదుల ఆధారంగా అధికారులు కూల్చివేశారు,స్థానికులు అడ్డుకునేందుకు ప్రయత్నంగా ఉద్రిక్తత వాతావరణ ఏర్పడింది, హైడ్రా అధికారులచర్యలతో మల్లం ే ఎట్ మద్దతుపలి కారు.¯ హైడ్రాఅధికారు లతోపాటు,,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశంలో ఎంపీ వద్దిరాజు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 24**: పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం కర్ణాటకలోని కూర్గ్ (కొడుగు)లో మూడవ రోజు సమావేశమయ్యింది.స్థాయీ సంఘం అధ్యయన యాత్ర కర్ణాటకలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.సంఘం ఛైర్మన్ సునీల్ తర్కరే అధ్యక్షతన సభ్యులు వివిధ చమురు సంస్థల ఉన్నతాధికారులు, అధికారులు,ప్రతినిధులతో సమావేశమై వినియోగదారులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన మరింత మెరుగైన, సత్వర సేవలందించే అంశాలపై చర్చించారు.ఇందులో భాగంగా సోమవారం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్,భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్,నుమలిగర్హ్ రిఫైనరీ లిమిటెడ్,బల్మేర్ లవారీ కంపెనీ లిమిటెడ్ అధికారులు, ప్రతినిధులతో సమావేశమయ్యారు.చమురు సంస్థల పురోభివృద్ధికి చేపట్టవలసిన, వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు,వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యల గురించి సమావేశంలో చర్చ జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు అధికారులకు పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



**భద్రాచలం జూన్ 24 నవభూమి ప్రతినిధి**: భద్రాచలం డిపోకు చెందిన సురేఖ కండక్టర్ మంగళవారం ఖమ్మం డ్యూటీ చేస్తుండగా బస్సులో 15 వేల రూపాయల విలువ గల ఒక సెల్ ఫోన్ దొరికినది. అది తీసుకువచ్చి స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావుకి అప్పచెప్పగా ఆ ఫోన్ కు వచ్చే ఫోన్ నెంబర్ల ఆధారంగా ఆ ఫోను గిరిజన కార్పొరేషన్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న భూక్య బాలుదిగా గుర్తించి అట్టి ఫోనును వారికి అప్పగించారు. వారు స్టేషన్ మేనేజర్ ని అభినందించారు.

## మద్యం మత్తులో కూతురి పట్ల అసభ్య ప్రవర్తన.. తండ్రిపై పోక్సో కేసు నమోదు

**బొల్లారం, జూన్ 24 :** మద్యం మత్తులో కూతురి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఓ వ్యక్తిపై బొల్లారం పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం కంటోన్మెంట్ క్వార్టర్స్‌లో నివాసముండే బాల నాగరాజు(40), లక్ష్మి దంపతులు. నాగరాజు వృత్తిరీత్యా పెయింటర్. గత కొన్ని రోజులుగా నాగరాజు అతిగా మద్యం సేవించి వచ్చి భార్య, కుమార్తెను అసభ్య పదజాలంతో దుర్భాషలాడుతూ కొడుతున్నాడు. కాగా ఈనెల 22న అతిగా మద్యం సేవించి కుమార్తెను దుర్భాషలాడుతూ అసభ్యకరంగా తాకాడని తమ కుమార్తె ఏడ్చుకుంటూ చెప్పిందని భార్య లక్ష్మి పోలీసులకు తెలిపింది. ఈ మేరకు భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

# ఉప్పల్ నాయీబ్రాహ్మణుల గ్రేవ్ యార్డులకు మహార్ధశ

## ఉప్పల్ నియోజకవర్గం చిలకనగర్ డివిజన్‌లోని నాయీబ్రాహ్మణుల గ్రేవ్ యార్డ్ కు రూ.40 లక్షల నిధులు మంజూరు చేయించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** నాయీబ్రాహ్మణుల గ్రేవ్ యార్డు అభివృద్ధికి,మౌళిక సదుపాయాల కల్పనకు రూ. 40లక్షల నిధులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు.పరమేశ్వర్ రెడ్డి కులపెద్దలకు నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం నిధులను మంజూరు చేయించారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ నియోజకవర్గ మిగతా ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు కూడా ఇదే తరహాలో నిధులను మంజూరు,చేయించనున్నట్టుగా తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ నాయీబ్రాహ్మణుల సంఘం అధ్యక్షులు తురాయి చంద్ర మోహన్,పయ్యావుల మోహన్,తురాయి మహేందర్,తురాయి భాస్కర్,మురళి,రాకేష్,బద్రి నారాయణ,శ్రీకాంత్,మధు అరుణ్ కుమార్, తురాయి దాస్,దశరథ్,నాగరాజు, కాంగ్రెస్ నాయకులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్,ఆగం రెడ్డి,అమరేశ్వరి,దేవి రెడ్డి,జంగయ్య,అం జయ్య,మహేందర్ ముదిరాజ్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు,

# నిరాహార దీక్షకు సంఘీభావం పలికిన ముప్పు శ్రీనివాస్ రెడ్డి




**నాగారం, జూన్ 22,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ టీం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహార దీక్షకు సంఘీభావం పలికిన నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలాగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, స్థానిక మున్సిపల్ చైర్మన్ నాయకులు సాకులు చూపారు తప్పా.. పరిష్కారం చూపలేదు. నాగారంలో వర్షాకాలంలో ముంపు ప్రాంతాల 22 కాలనీలు పడుతున్న బాధలు వర్ణనీయం వర్షాకాలం వచ్చిందంటే రాత్రి పగలు స్థానిక ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించక వారి రాజకీయ అవసరాల కోసమే నాయకులు పబ్బం గడుపుతూ పదవులను అనుభవించారని ఎలాంటి పరిష్కారం చూపలేదంటూ నాగారం లోని టీం జె ఏ సి చేపట్టిన నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగారం జేఏసీ అధ్యక్షులు జయకుమార్,నాగారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు వెంకట రెడ్డి,మాజీ కౌన్సిలర్ హరిబాబు, మాజీ వార్డు సభ్యులు సాయినాథ్ గౌడ్, జేఏసీ సెక్రెటరీ కమలాకర్, జేఏసీ వైస్ ప్రెసిడెంట్ జితేందర్ రెడ్డి,జేఏసీ సభ్యులు వేణుగోపాల్,సతీష్ రెడ్డి,టిడిపి అధ్యక్షులు జంగారెడ్డి, ఉమాశంకర్ గౌడ్,దీపక్ తివారి, ఆశా బిందు, కాలనీవాసులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ నిర్వహించిన కూకట్ పల్లి పోలీస్‌లు






**కూకట్‌పల్లి, జూన్ 24 (నవభూమి ప్రతినిధి):** మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు అవగాహన కల్పించే లక్ష్యంతో కూకట్‌పల్లి పోలీసులు మంగళవారం మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీని నిర్వహించారు. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ నుండి జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ వరకు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏసీపీ రవి కిరణ్ రెడ్డి, కూకట్‌పల్లి ఎస్‌హెచ్ఓ రాజేష్, కేపీహెచ్‌బీ ఎస్‌హెచ్ఓ సబ్‌ఇన్‌స్పెక్టర్లు రామకృష్ణలు పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాల దుర్వినియోగానికి లోనవకుండా ఉండేందుకు సామాజిక, కుటుంబ స్థాయిలో జాగ్రత్తలు అవసరమని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి తీవ్ర హానికరమన్నారు. యువతను దారి తప్పించే ఈ వ్యసనాన్ని మూలాలతో నిర్మూలించేందుకు అందరూ కలిసికట్టుగా పోరాడాలన్నారు విద్యార్థుల్లో చైతన్యం సృష్టించడమే ఈ ర్యాలీ లక్ష్యని తెలిపారు.విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్న ఈ ర్యాలీ సందేశాత్మకంగా ప్లకార్డులు, నినాదాలతో మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరసిస్తూ వారు నడిచారు.

# లాలాగూడా పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి అదృశ్యం



**ఉస్మానియా యూనివర్సిటీ :** ఇంట్లో చోటు చేసుకున్న చిన్న గొడవ కారణంగా ఒక యువతి ఇల్లు విడిచి వెళ్లిన ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై నాగరాణి తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్ సంజన (19) కుటుంబంతో సహా తార్నాక డివిజన్ ఇందిరానగర్‌లో ఉంటూ, డిగ్రీ చదువుకుంటోంది. ఈ నెల 14న కుటుంబ సభ్యుల మధ్య స్వల్ప గొడవ చోటుచేసుకుంది. దీంతో ఈ నెల 18న ఉదయం 11 గంటలకు సమయంలో ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా సంజన వెళ్లిపోయింది. దాంతో సంజన గురించి బంధువులు, స్నేహితుల వద్ద వాకబు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. గతంలో ఒక నెల క్రితం ఇలాంటి పరిస్థితుల్లోనే ఒకసారి ఇంటి నుంచి వెళ్లిపోయిన సంజన కొన్ని రోజుల తర్వాత తిరిగి ఇంటికి వచ్చింది. ఈసారి మాత్రం ఇంటికి తిరిగి రాకపోవడంతో సంజన అన్న సోమేశ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### బీజేపీ చిలుకానగర్ డివిజన్ ప్రధానకార్యదర్శిగా

# పెరుమాళ్ శివ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక



**ఉప్పల్ -నవభూమి:**నాపై నమ్మకంతో,నన్ను నమ్మి,నా కష్టాని గుర్తించి నన్ను బీజేపీ చిలుకానగర్ డివిజన్ ప్రధానకార్యదర్శిగా నియమించిన గౌ పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి, జిల్లా అధ్యక్షులు మల్లా రెడ్డికి,బీజేపి మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డికి,రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ కి,మాజీ శాసనసభ్యులు బేతి సుభాశ్ రెడ్డికి,బీజేపి చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయికి హృదయపూర్వక ధన్యవాదాలు బీజేపీ చిలుకానగర్ డివిజన్ ప్రధానకార్యదర్శిగా పెరుమాళ్ శివ కుమార్ తెలిపారు,నన్ను గుర్తించి 2014లో పార్టీలోకి ఆహ్వానించి ఇప్పటికి నా వెన్నుతట్టి ప్రోత్సహించి అలాగే నాలాగ ఎందరినో పార్టీకి పరిచయం చేసిన ఆత్మీయ అన్నయ్య,గోనె శ్రీకాంత్ ముదిరాజ్ కి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు,గత 11 సంవత్సరాలుగా క్రియాశీలకంగా పార్టీ కోసం పనిచేసిన నన్ను గుర్తించి నాకు ఈ భాద్యతను అప్పగించి అలాగే నియామక పత్రాన్ని అందించిన డివిజన్ అధ్యక్షుడికి,పార్టీ సీనియర్ నాయకులకు,జిల్లా నాయకులకు,రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, డివిజన్లో పార్టీ పటిష్ట కోసం అధిష్టానం సూచించే ప్రతి కార్యక్రమాన్ని చేపడతాను. గ్రేటర్ ఎన్నికల సమయానికి డివిజన్లో పార్టీని మరింత బలోపేతం చేయడాని కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

### జేఎన్టీయూహెచ్ విద్యార్థి నాయకులకు

# నామినేటెడ్ పదవుల్లో అవకాశం ఇవ్వండి

**సీఎం రేవంత్‌కు విజ్ఞప్తి చేసిన సంఘాల నాయకులు**





**కూకట్‌పల్లి, జూన్ 24 (నవభూమి ప్రతినిధి):** జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) విద్యార్థి సంఘ నాయకులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాతినిధ్యం కల్పించాలని విద్యార్థి సంఘాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరాయి. ఈ మేరకు జేఎన్టీయూహెచ్ ఆవరణలో విద్యార్థి నాయకులు మంగళవారం యూనివర్సిటీలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ... జేఎన్టీయూహెచ్ రాష్ట్రంలోని ప్రముఖ సాంకేతిక విద్యా సంస్థగా పేరుగాంచిందని, లక్షలాది మంది విద్యార్థులు ఈ సంస్థతో అనుబంధంగా ఉన్నారని, వారు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కానీ, విద్యార్థుల గొంతు వినిపించే నాయకులు మాత్రం నామినేటెడ్ పదవుల్లో చోటు పొందడం లేదు అనే విషయంలో ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలు, సంక్షేమం కోసం పోరాడుతున్న నాయకులకు సరైన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. జేఎన్టీయూహెచ్ విద్యార్థి సంఘాల తరపున కరుణాకర్ రెడ్డిని నామినేటెడ్ పదవికి పరిశీలించాలని సీఎం కు మనవి చేస్తున్నాం అని పేర్కొన్నారు.

శాడగొండ కరుణాకర్ రెడ్డికి మద్దతు...

కరుణాకర్ రెడ్డి విద్యార్థి రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందినట్టు విద్యార్థి సంఘాలు తెలిపాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, యువజన కాంగ్రెస్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో జేఎన్టీయూహెచ్ జేఏసీ చైర్మన్‌గా సేవలందించిన కరుణాకర్, పరిశోధన విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేశారని వివరించారు. కాంట్రాక్ట్ టీచర్ల నియామకాల్లో తెలంగాణ వారికి ఉద్యోగ భద్రత కల్పించడంలో కృషి చేశారని, పీహెచ్‌డీ అడ్మిషన్లు రద్దు సమయంలో న్యాయ పోరాటాలు చేసినట్టు గుర్తుచేశారు. విద్యార్థి సంఘాలను సమన్వయం చేస్తూ, విభజిత రెడ్డి సంఘాలను ఏకం చేసి కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారని తెలిపారు. కరుణాకర్ రెడ్డి అర్హత, సామర్థ్యం కలిగిన నాయకుడన్నారు. మా విశ్వవిద్యాలయానికి తగిన ప్రతినిధిగా ఆయనను ఎంపిక చేయాలని విద్యార్థి నాయకులు పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో విద్యార్థి సంఘాల నాయకులు డాక్టర్ శాడగొండ కరుణాకర్ రెడ్డి, జవ్వాజి దిలీప్, అంబటి తేజ, బోయపల్లి అశోక్ గౌడ్, ఎర్రవెల్లి జగన్, లకావత్ భానుప్రకాష్ నాయక్, రాహుల్ నాయక్, శివ కృష్ణ, దుర్గా ప్రసాద్, సాగర్ నాయక్, పవన్ కుమార్, రోషన్, తేజ, శ్రవణ్ కుమార్, శశి కుమార్, సురేష్, రవి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫేస్ట్ వేల్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్







**కుత్బుల్లాపూర్ - జూన్ 24:(నవభూమి ప్రతినిధి)**దుండిగల్ మున్సిపాలిటీ, మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్, ఎన్. వేంకటేశ్వర నాయక్ ప్రారంబించినారు. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా మహిళ సంఘాలసభ్యులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి మహిళ సంఘాల వారు తయారు చేసి తినుబండరాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వ సహకారంతో వ్యాపా రాలలో సైతం రాణిస్తూ మరొకరికి ఉపాధి కల్పించే విధంగా ఎదగాల న్నారు. ప్రభుత్వం మహిళ సంఘాలకు అనేక విధాలుగా కృషి చేస్తుం దన్నారు. మహిళలు ఇంటి పనులతోనే కాకుండా ఉద్యోగ, ఉపాధి మార్గాలను ఎంచుకుని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ , క్రైమ్ సిఐ సతీష్ , మున్సిపల్ మేనేజర్ లక్ష్మయ్య, మెప్మా సిఓ మంజుల, ఆర్పిలు శాంత, రాణి, మల్లేశ్వరి, అరుణ, నాగమణి, అది లక్ష్మి, మెప్మా సం ఘాల సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**బూర్గంపాడు జూన్ 24 నవభూమి:** వ్యవసాయం, రైతాంగానికి రూ. 1,05,266 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం అని, నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచనల మేరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన ఎడాదిన్నర కాలంలోనే అన్నదాతల ఆత్మగౌరవానికి రైతుల చెమట చుక్కలకి ప్రజా ప్రభుత్వం అందించిన భరోసాగా అభివర్ణిస్తూ తొమ్మిది రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలను సుమారు 70 లక్షల 11 వేల 984 మంది రైతుల ఖాతాల్లో జమజేసినందుకుగానూ కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిపట్ల హర్షిస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి రైతుల సమక్షంలో మండల కాంగ్రెస్ శ్రేణుల నడుమ పాలాభిషేకం, మిఠాయిలు పంచుతూ రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమానికి శ్రీకారంచుట్టిన బూర్గంపాడు మండలం కాంగ్రెస్ యంత్రాంగం. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, స్థానిక మండల రైతులు, జిల్లా,నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు ఐ ఎన్ టీ యూ సి నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు మండల పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ, ఎస్టి, బీసీ మైనారిటీ ప్రతినిధులు, పార్టీ యువజన శ్రేణులు, అభిమానులు పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాలనీలో వసతుల కల్పనకు కృషి చేస్తా : బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జూన్ 24:(నవభూమి ప్రతినిధి)**-గాజుల రామారం డివిజన్ ఏరోనాటిక్స్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ సొసైటీ - ఏరో నగర్ (ప్రగతి నగర్) సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని మౌళిక వసతులపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లు, వార్డుల్లోని అనేక ప్రాంతాలలో మౌళిక వసతులను కల్పించామని, రానున్న రోజుల్లో ఏరో నగర్లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరోనాటిక్స్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఏ. తిరుపతి రావు, సెక్రటరీ టి. రాజగోపాల్, కోశాధికారి కె. సాయి ప్రసాద్, ఉపాధ్యక్షులు ఏ. వీరా రాణి, కాలనీ వాసులు సుబ్బు యార్లగడ్డ తదితరులు పాల్గొన్నారు.

## కెయం ప్రతాప్‌కు జన్మదిన శుభాకాంక్షలు





**కుత్బుల్లాపూర్ - జూన్ 24:(నవభూమి ప్రతినిధి)**రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కెయం. ప్రతాప్. జన్మదిన వేడుకల్లో భాగంగా, వివిధ కాలనీల, బస్తీల నాయకులు,కార్మిక నాయకులు, అభిమానులు ప్రతాప్ కుజన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.

# నిరుపేదలకు సిఎం సహాయనిధి: ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ – జూన్ 24:(నవభూమి ప్రతినిధి)**నిరుపేదలకు ఆర్థిక చేయూత నిచ్చేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన సుమారు 10 లక్షల రూపాయల విలువగల 26 చెక్కులను లబ్ధిదారులకు ఇవాళ చింతల్‌లోని ఎమ్మెల్యేకార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు, నాయకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఆర్థిక చేయూతనిస్తూ అర్హులైన ప్రతీ ఒక్క నిరుపేదను ఆదుకునేలా ప్రభుత్వం తరఫున ఈ సాయం ఎంతో అవసరమవుతుంది అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, వీరంశెట్టి, లక్ష్మణ్, పాపులు గౌడ్, విఘ్నేష్, మనోజ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలి : నియోజవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్



**కుత్బుల్లాపూర్ – జూన్ 24:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ ఉపాధ్యక్షులు దొడ్ల నాగేశ్వర్ రెడ్డి కుమార్తె అనూష కి రూ. 1,00116/- ల కల్యాణ లక్ష్మి చెక్కును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి , రాజు చారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్, గఫ్ఫార్, అజయ్, ప్రశాంత్ రెడ్డి, సోము, అది రెడ్డి పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ లేకుండా నడిపిస్తున్న

# వ్యాపార కేంద్రాలపై చర్యలు తీసుకోండి



**కుత్బుల్లాపూర్ – జూన్ 24:(నవభూమి ప్రతినిధి)**సర్కిల్ లోని అనేక ప్రాంతాల్లో ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపార కేంద్రాలను నడిపిస్తు, అక్రమ వ్యాపారం చేస్తూ నకిలీవి వాడుతు వినియోగదారులను మోసం చేస్తున్నారని,టాక్స్ లు కూడా లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తూ ప్రభుత్వ అందయానికి గండి కొడుతూ ప్రజల వద్ద అధిక ధరలకు అమ్ముతున్నారని అలాంటి వ్యాపార కేంద్రాలను మూసి వెయ్యాలని,అలాగే షాప్ లను రోడ్డు పైనవరకు షెడ్డులు వెయ్యడం వల్ల రోడ్డు పైన పార్కింగ్ వల్ల ట్రాఫిక్ ఏర్పడుతుందని అలాంటి వాటిని వెంటనే తొలగించాలని నేడు సిపిఐ కుత్బుల్లాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నర్సింహా కి వినతిపత్రంఇవ్వడంజరిగింది.ఇలాంటివి తమ దృష్టిలో ఉన్నాయని అలాంటివాటిని గుర్తించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శి హరినాథ్,సిపిఐ నాయకులు నర్సింహారెడ్డి, కనకయ్య,ప్రభాకర్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టులో జరిగే జిల్లా సిపిఐ సభలను

# విజయవంతం చేయండి



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, జూన్ 24:** ఆగస్టులో కుత్బుల్లాపూర్ లో జిల్లా స్థాయిలో జరిగే సమావేశాలను విజయవంతం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి కోరారు . మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు .పేదలకు అండగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు అల్వాల్ మండల సిపిఐ కార్యదర్శి అమరావతి బాబు అధ్యక్షతన యాప్రాల్ పార్టీ కార్యాలయం లో మండల కార్యవర్గం సమావేశంఏర్పాటు చేయడం జరిగింది . ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కుత్బుల్లాపూర్ మండలంలోఆగస్టు 19 నుండి 22 వరకు ఏర్పాటు చేయడం జరిగింది ఈ మాసభలలో దాదాపు 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు కావున పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క మహాసభలను జయవంతం చేయాలని పిలుపునిచ్చారు కావున ఆల్వాల్ మండలంలో ఉన్నటువంటి బడ శ్రామికవేతలు స్నేహ బిలాసులువిరివిరిగా విరాళాలు ఇచ్చి ఈ యొక్క మాసభలకు తోడ్పాటు ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు టి శంకర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కే సహదేవ్ రైతు సంఘం నాయకులు డి జంగయ్య ఏఐవైఎఫ్ నాయకులు సల్మాన్ బేగ్ పార్టీ నాయకులు పి చంద్రయ్య మండల సహాయ కార్యదర్శి వై వెంకటేష్ మండల కార్యవర్గ సభ్యులు స్వామి సంతోష పద్మ జి కృష్ణ లలిత కోమల తదితరులు పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాల బానిసలుగా మారకండి

## విద్యార్థులకు సీఐ రవీందర్ రెడ్డి హెచ్చరిక








**పఠాన్‌చెరు – నవభూమి ప్రతినిధి:** మాదక ద్రవ్యాలకు బానిసలూ కాకోడదని ఐడిఎ బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు.

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26ను పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాలో భాగంగా బొల్లారంలోని శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఐడిఎ బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వాడకంవల్ల కలిగే దుష్ఫలితాల గురించి ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి అవగహనా కల్పించారు. విద్యార్థి దశనుండే మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్ఫలితాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతియొక్కరి పై ఉందన్నారు. ప్రతి పౌరుడు తన బాధ్యతగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సూచించారు. ఎక్కడైనా ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం మరియు సంగారెడ్డి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు బానిసను కామని,మాదక ద్రవ్యాలకు బానిసలూ కాకుండా భాధ్యతగల పౌరులుగా ఉంటామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు.

మొక్కలు నాటిన ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి

మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల భాగంగా శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఏర్పాటు చెసిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో సందర్భంగా పాఠశాల ఆవరణంలో పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి మొక్కలు నాటారు.పర్యావరణన్ని పరిరక్షించడం అందరి భాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్ దశరథ, కిష్ట రెడ్డి, శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల కరెస్పాండంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి,పోలీస్ సిబ్బంది , విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్బ్స్ 2025 అత్యంత ప్రభావవంతమైన సిఎంఓల జాబితాలో టాటా మోటార్స్ శుభ్రాన్షు సింగ్

## ఎఫీ లయన్స్ ఫౌండేషన్ ప్రారంభ బోర్డులో సభ్యత్వం




**హైదరాబాద్, జూన్ 24(నవభూమి):** టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శుభ్రాన్షు సింగ్, ఫోర్బ్స్ ప్రకటించిన 2025 ప్రపంచ అత్యంత ప్రభావవంతమైన సిఎంఓల జాబితాలో స్థానం దక్కించుకున్నారు. బ్రాండ్ నిర్మాణంలో ఆయన చూపిన నైపుణ్యం, వ్యూహాత్మక దృష్టికోణం, భారతీయ సందర్భాల పట్ల ఉన్న అవగాహన ఈ గుర్తింపు దక్కించేందుకు దోహదపడ్డాయి. ప్రతీ సంవత్సరం విడుదలయ్యే ఈ జాబితాలో, వినియోగదారుల ప్రవర్తనను ప్రభావితం చేస్తూ, పరిశ్రమల్లో అర్థవంతమైన మార్పు తీసుకొస్తున్న సిఎంఓలను ఫోర్బ్స్ గౌరవిస్తుంది. ఈ ఏడాది భారతదేశం నుంచి ఎంపికైన ఇద్దరిలో శుభ్రాన్షు సింగ్ ఒకరు. ఇదిలా ఉండగా, తాజాగా ఏర్పాటైన ఎఫీ లయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ల ప్రారంభ బోర్డులో సింగ్‌ను సభ్యునిగా ఆహ్వానించింది. ఈ ఫౌండేషన్, ప్రపంచవ్యాప్తంగా ప్రాతినిధ్యం తక్కువగా ఉన్న వర్గాలకు విద్య, అవకాశాల కల్పన ద్వారా మార్కెటింగ్ రంగంలో ప్రతిభను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం, దక్షిణాసియా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టితో సింగ్ ఈ ఫౌండేషన్ కార్యకలాపాల్లో పాలుపంచుకుంటారు. ఈ సందర్భంగా సింగ్ మాట్లాడుతూ – "ఫోర్బ్స్ గుర్తింపు చాలా వినయంగా స్వీకరిస్తున్నాను. బ్రాండ్ నిర్మాణం, అర్థవంతమైన కథనాలు చెప్పే శక్తిపై నాకున్న నమ్మకాన్ని ఇది మరింత బలపరుస్తుంది" అని అన్నారు.

**డ్రైవింగ్ బ్రాండ్ ఇండియా**

సింగ్ నేతృత్వంలో, టాటా మోటార్స్ వాణిజ్య వాహన బ్రాండ్ భావోద్వేగం, ఉద్దేశ్యం, జాతీయ గుర్తింపు కలబోసిన కొత్త దిశలో ప్రయాణిస్తోంది. మార్కెటింగ్‌లో వ్యాసంగంగా ఆలోచించే నాయకుడిగా ఆయన పనితనం అభినందనీయం.

# సెయింట్ ఆన్స్ స్కూల్ వద్ద ఎమ్మెల్యే ధర్నా

### సెయింట్ ఆన్స్ స్కూల్ సీజ్ చేసిన ఎంఇఓ బాపిరెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** అనుమతులు లేకుండా స్కూల్ నడుపుతున్న సెయింట్ ఆన్స్ స్కూల్ వద్ద ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ధర్నా నిర్వహించారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న స్కూల్ నీ వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.ఎట్టకేలకు సెయింట్ ఆన్స్ స్కూల్ ను మంగళవారం కాప్రా ఎంఈఓ బాపిరెడ్డి సీజ్ చేసారు.ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో పాటు కార్పొరేటర్లు స్కూలు ఎదుట సుమారు రెండు గంటల ధర్నా చేశారు. పోలీసుల జోక్యంతో స్కూల్ లో ఇరువర్గాల మధ్య జరిగిన చర్చలతో తోపాటు జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారితో ఫోన్ లో మాట్లాడి స్కూలు సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఆందోళన విరమించారు.బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,ప్రభుదాస్,సాయి జెన్ శేఖర్, పార్టీ నాయకులు,కార్యకర్తలు విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాకళాకారాణి అంజలికి శ్రద్ధాంజలి: ప్రజాకళాకారాణి అంజలికి సిపిఐ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. నవభూమి కుత్బుల్లాపూర్

# బొటానికల్ గార్డెన్‌లో 5కె రన్

### - టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్

### - జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు







**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 24:** తన జన్మదినం సందర్భంగా బొటానికల్ గార్డెన్ లో శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5కె రన్ లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. మంగళవారం 50వ పుట్టిన రోజున ఆపరేషన్ సిందూర్, పహల్గాం దాడి, విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంఘీభావంగా జగదీశ్వర్ గౌడ్ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవలి విషాద సంఘటనల నేపథ్యంలో ఈ సంవత్సరం నా పుట్టిన రోజును సాదాసీదాగా జరుపుకుంటున్నానని అన్నారు. ఇది ఉత్సవంగా కాకుండా మౌనాన్వితమైన ఆవిష్కరణగా, ఇటీవల జరిగిన విషాద సంఘటనల్లో ప్రభావితులైన వారికి గౌరవంగా ఆపరేషన్ సిందూర్, పహల్గాం దాడి, విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థంగా పరుగెత్తడం గొప్పగా ఉందని అన్నారు. 5కె రన్ లో పాల్గొనడం, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం, ప్రజలకు సహాయం చేయడం, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నా కోసం చేసే గొప్ప మద్దతు అవుతుందని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సుమారు 200 క్వింటాల్ రేషన్ బియ్యం పట్టుకున్న పౌర సరఫరా అధికారులు





**పతాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** రోడ్డు పక్కన నిల్వ ఉంచిన సుమారు 200 క్వింటాల్ రేషన్ బియ్యం లారిని పక్క సమాచారంతో పౌర సరఫరా అధికారులు పట్టుకున్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో అక్రమంగా రేషన్ బియం నిల్వ ఉంచిన లారీను గ్రామ శివారులో గ్రామస్థులు పట్టుకొని పోలీసులుకు,పౌర సరఫరా అధికారులకు సమాచారం అందచేశారు.పక్కా సమాచారంతో రేషన్ బియ్యం నిల్వ చెసిన లారీను, ఇద్దరు డ్రైవర్ లను పౌర సరఫరా అధికారులు అదుపులోకి తీసుకున్నారు.బియ్యం ఎవరు నిల్వ ఉంచారు అనే కోణంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పౌర సరఫరా డిప్యూటీ తహసీల్దార్ తేజస్విని రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్లు



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి :** ఇటీవల జరిగిన బదిలీలలో తెల్లాపూర్, గడ్డ పోతారం మున్సిపల్ కమిషనర్లుగా బదిలీపై వచ్చిన అజయ్ కుమార్ రెడ్డి, వెంకట రామయ్యలు మంగళవారం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపాలిటీల అభివృద్ధిలో కమిషనర్లది అత్యంత కీలక పాత్ర అని.. ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, బాల్ రెడ్డి, సోమిరెడ్డి, మేఘా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌లో భాగంగా మొక్కలు పంపిణి చేసిన బీజేపీ నాయకులు



**పతాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** వికసిత్ భారత్ లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన సందర్భంగా సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు సి. గోదావరి అంజి రెడ్డి అధ్యక్షతన మహిళా మోర్చా ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం పటాన్ చేరు నియోజకవర్గంలోని రుద్రారం గ్రామం గణేష్ గడ్డ దేవాలయం ఆవరణలో మొక్కల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్సి అంజి రెడ్డి , రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి శిల్పా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాణిక్ రావు,రాజశేఖర్ రెడ్డి , మహిళా మోర్చా మీనా గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు,కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం పట్ల కట్టుబాటుతో కాంగ్రెస్ ప్రభుత్వం

## రాష్ట్రవ్యాప్తంగా 9 రోజులలో రూ.9000 కోట్ల నిధుల జమ - గుమ్మడిదలలో రైతు భరోసా సంబరాలు



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** గుమ్మడిదల మండల కేంద్రంలో రైతు భరోసా నిధుల పంపిణీ సందర్భంగా రైతు భరోసా సంబరాలు ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగ్ రావు ఆధ్వర్యంలో బాణసంచ కాలుస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు తినిపించుకున్నారు . ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ఆత్మకమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కేవలం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం దేశవ్యాప్తంగా గర్వించదగిన విషయం అని పేర్కొన్నారు. గుమ్మడిదల మండలంలో సుమారు 90 శాతం మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని తెలిపారు. మిగిలిన వారికీ కూడా త్వరలోనే లబ్ధి పొందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. గతంలో కూడా ఒక్క విడతలోనే రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని గుర్తు చేశారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్లో గత ప్రభుత్వం రైతులపై చిన్నచూపు చూసిందని, ప్రస్తుతం తమ హయాంలో రైతులకు పెద్దపీట వేస్తూ అంచలంచలుగా అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నామని, రైతులతో ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొని ముఖ్యమంత్రి ఇచ్చిన సలహాలు సూచనలు వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ మద్ది వీరారెడ్డి, బొంతపల్లి ఆలయ కమిటీ చైర్మన్ మద్ది,ప్రతాపరెడ్డి, దోమడుగు తాజా మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజార్,మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్, మాజీ రైతు సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, రైతు సహకార సంఘం అధ్యక్షుడు నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు తులసిదాస్, జయశంకర్ గౌడ్, పడమటి లక్ష్మారెడ్డి, మైపాల్ రెడ్డి,బిక్షపతి రెడ్డి, కావలి శంకర్ యాదవ్, సురభి కుమార్ గౌడ్ సరెడ్డిగారి జైపాల్ రెడ్డి, ఇప్ప వినోద్,మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, యువజన నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- డిప్యూటీ కమిషనర్లతో సమీక్ష సమావేశం





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 24:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి, చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పి.మోహన్ రెడ్డి, కూకట్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గంగాధర్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా పని చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలో అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, పెండింగులో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని చెప్పారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యేలా చూడాలని, పనులలో వేగం పెంచాలని, సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని, అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని, మాన్ సూన్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడాలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని తెలియచేసారు. ఈ సమీక్ష సమావేశంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మేడిపల్లి సర్వే నం 62/1...

# బాపూజీనగర్ భూబాధితులకు న్యాయం చేయండి

- మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసిన జాతీయ ఎస్టీ కమిషన్
- బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం : కాంగ్రెస్ నేత శీలత బద్రు నాయక్

**మేడిపల్లి, నవభూమి, జూన్ 24:** మేడిపల్లి మండల పరిధిలోని సర్వే నం 62/1 (62) బాపూజీ నగర్ పేద గిరిజన ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలను అక్రమార్కుల నుంచి స్వాధీనం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసిన జాతీయ ఎస్టీ కమిషన్.

గత సంవత్సర కాలంగా బాపూజీ నగర్ భూ బాధితుల ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శ్రీలత బద్రు నాయక్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనేక విషయాలు వివరించారు. బాధితుల న్యాయం కోసం స్థానిక ఎమ్మార్వో, మేడ్చల్ జిల్లా కలెక్టర్ లకు అనేక సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఢిల్లీలోని జాతీయ ఎస్టీ కమిషన్ కు బాధితుల తరఫున ఫిర్యాదు చేయడం జరిగింది. మే 15న జిల్లా కలెక్టర్, రాచకొండ కమిషనర్ జాతీయ ఎస్టీ కమిషన్ ముందు హాజరు అయి వివరణ ఇచ్చారు. పేదల పట్టాలు లాక్కుని దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు సూచించారు. బాధితులు ఫిర్యాదు చేస్తే పట్టించుకోని మేడిపల్లి ఎమ్మార్వో పై సమగ్ర విచారణ జరిపి 30 రోజుల్లో



తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని కలెక్టర్ ను ఆదేశించినట్లు తెలిపారు. పెదల గురించి పోరాటం చేస్తున్న తనపై మాజీ మేయర్ అమర్ సింగ్, సుభాష్ నాయక్ తప్పుడు నివేదికలు సమర్పించి పదవి నుంచి తప్పించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ అక్రమాలు, భూకబ్జాలు, వసూళ్ల పర్వం బట్టబయలు అవుతుందనే భయంతో భౌతిక దాడులకు పాల్పడ్డారని తెలిపారు. ఎవరికి భయపడే ప్రసక్తే లేదని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, ప్రజా సమస్యలపై తన పోరాటం నిరంతరాయంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఆంధ్రకు చెందిన వ్యక్తికి మహిళా అధ్యక్షురాలు పదవి అమ్ముకోవడం సిగ్గు చేటని మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో బాధితులు ఆంగోత్ బద్రి, పద్మ, గుగులోతు వసంత, గూగులోతు సౌందర్య, పత్తి భాయి, బంజారా నాయకులు గూగులోతు శ్రీనివాస నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్ పల్లి పాఠశాలలో విద్యార్థులకు పుస్తక సామాగ్రి అందజేత



**రాజేంద్రనగర్, నవభూమి: జూన్ 23:** సుల్తాన్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వార్డు సభ్యులు వీరాచారి పుస్తక సామాగ్రిని అందజేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో బుధవారం ప్రభుత్వ పాఠశాలలో గ్రామ వార్డు సభ్యులు కేవీరాచారి ఒకటవ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు, అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయపడడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్, దేవేందర్, మహేష్ గౌడ్, ఇక్బాల్, శ్రీకాంత్ యాదవ్, శ్రీను, బల్వంత్ రెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంకటరెడ్డి

### శుభాకాంక్షలు తెలియజేసిన దమ్మాయిగూడ జర్నలిస్టులు



**దమ్మాయిగూడ, జూన్ 24,(నవభూమి న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎం.వెంకటరెడ్డి. మంగళవారం ఈ సందర్భంగా స్థానిక కీసర మండలం పరిధిలోని జర్నలిస్టులు నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ఎన్ వెంకట్ రెడ్డికి ఘనంగా పూలమాలలు వేసి సత్కరించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు తమ అభిప్రాయ విషయాలను వెల్లడిస్తూ గతంలో కమిషనర్లు అక్రమార్కులకు వంతపాడుతూ అక్రమ నిర్మాణాలకు కి సహకరించారని అలా కాకుండా ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూర్చే విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నిక్కచ్చిగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంకటరెడ్డి మాట్లాడుతూ తన ఆధీనంలో ఉన్న పనిని చట్టపరంగా ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పని చేస్తానని అవినీతికి అక్రమాలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకునేలా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టిడబ్ల్యూజే అధ్యక్షుడు అమర్, ఎండి రియాజ్, రాము, చిత్తారి రాజు యాట రాజు, కడారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక చేయూత

### ఉదారత చాటుకున్న మాల సంక్షేమ సంఘం ప్రతినిధులు



**మేడిపల్లి నవభూమి, జూన్ 24:** చిల్కానగర్ ప్రాంత నివాసి అయిన సూర్యచంద్ర గత కొంత కాలం క్రితం తార్నాకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విపరీతమైన గాయాలతో మంచాన పడి, మెరుగైన వైద్యం చేయించుకునే స్తోమత లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు అని ఇతరుల ద్వారా తెలుసుకుని ఆర్థిక చేయూతకు ముందుకు వచ్చిన చిల్కానగర్ మాల సంక్షేమ సంఘం ప్రతినిధులు. సంఘం అధ్యక్షులు మాస శేఖర్ ఆధ్వర్యంలో సూర్యచంద్ర కుటుంబానికి కొంత మొత్తంలో నగదు రూపంలో ఆర్థిక సహాయం చేశారు. ఒక రైస్ బాగ్ అందించారు. భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల శ్రీనివాస్, కోండ్ర రాములు, కొంగర రామచందర్, దేవుళ్ళ పురుషోత్తం, పోడిశెట్టి కృష్ణ, బెజ్జం రవికుమార్, నక్క సుందర్, ఆంజనేయులు, రామ్ నర్సయ్య, అనుముల వీరు, రావుల శ్రీనివాస్, శ్రీనివాసరావు, మాస దామోదర్, బాబురావు, పోచయ్య, రామకృష్ణ, సుదర్శన్, అనిల్ కుమార్, పవన్ కుమార్, భాస్కర్, నరేష్, నరేందర్, స్వామి అర్జున్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 27న చెంగిచెర్లలో బోనాల పండుగ



**మేడిపల్లి, నవభూమి, జూన్ 24:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని చెంగిచెర్లలో జులై 27న బోనాల పండుగ నిర్వహించ నిర్ణయించారు. మంగళవారం రోజున గ్రామ పెద్దలు, వివిధ కాలనీల అధ్యక్షులు సెక్రెటరీలు, కుల సంఘాల నాయకులు సమావేశమై అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని, పెద్దల సలహాలు సూచనల మేరకు అందరికీ అనుకూలమైన రోజు జూలై 27 నాడు బోనాల పండుగ నిర్వహించ తలపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తచందర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్, మాజీ వార్డు సభ్యులు కుర్రిశివశంకర్ , కొత్త ప్రభాకర్ గౌడ్, రంగ బ్రహ్మన్న గౌడ్, కొత్త శ్రీశైలం గౌడ్, నాయకులు కొత్త గోపాల్ గౌడ్, ఏర్పుల శంకర్, కొత్త విక్రం గౌడ్, కుర్రి మహేష్, పసుల శ్రీను, రసాల కుమార్, బింగి యోగేష్, మేకల యాదగిరి పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌లో పేరుపొందిన విజేతలకు రావుల శేషగిరి చేతుల మౌలికంగా కప్ అందజేత



**కుత్బుల్లాపూర్ - జూన్ 24:(నవభూమి ప్రతినిధి)**గాజులరామారం రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ వాస్తువులు నసీం అబ్బాయి షేక్ జావిద్ తన కెప్టెన్సీలో శైలేష్ స్టీకర్ క్రికెట్ టీం. టోర్నమెంట్ లో తన బృందంతో విజేతగా ఉండి కప్ సాధించారు. ఈ కప్పునిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాని కి జిల్లా మోర్చా ఓ బి సి ఉపాధ్యక్షులు లకోజి మురళీకృష్ణ కాలనీ అధ్యక్షులు భాస్కర్ రాష్ట్ర నాయకుడు పీట్ల మల్లేష్ మన్మధ గంగాధర్ ఈశ్వర్ శ్రీనివాస్ గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

# రైతు భరోసా సంబురాలలో పాల్గొన్న మేకల మల్లి బాబు యాదవ్, ఎంపీడీవో రవీందర్


**కామేపల్లి, నవభూమి,జూన్ 24 :** రైతులను ఆదుకునేది, రైతాంగ విలువలను కాపాడేది రైతు కష్ట సుఖాలలో పాలు పంచుకుని నిత్యం రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% మాత్రమే నిలుస్తుందని మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.మంగళవారం కామేపల్లి మండలం కొండాయి గూడెం రైతు వేదికలో రైతు భరోసా సంబురాలు ఘనంగా జరిగాయి.ఈ సంబురాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో గానీ రాష్ట్రంలో గాని అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్, పంటల బీమా పథకంను కీర్తిశేషులు దివంగత నేత డా: వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ప్రారంభించ డం జరిగిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎన్నో అక్రమాలు,అవినీతి జరిగి ధనిక రాష్ట్రమును అప్పులపాలు చేయడం వలన,రాష్ట్రం ఎంత లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా రైతు భరోసా పథకమును ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగ్విజయంగా కేవలం 9 రోజులలో పారదర్శకంగా నేరుగా రైతుల ఖాతాలలో నగదు జమ చేసిందని, ఇలాంటి ప్రజా ప్రభుత్వం ఎప్పుడు లేదని అధికారులు సైతం మాట్లాడుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు 9 వేల కోట్ల రూపాయలు మంజూర య్యాయని,దానిలో భాగంగా కామేపల్లి మండలం కు 11986 మంది రైతులకు 18 కోట్ల 15 లక్షల ఎనిమిది వేల మూడువండల తొంబై ఒక్కటి రూపాయలు రైతు భరోసా నిధులు మంజూరయ్యాయని తెలిపారు.

# పాలప్యాకెట్ పాడైపోవడంతో పోలీస్‌స్టేషన్ మెట్లెక్కాడు

◆ కేసు నమోదు చేసిన పోలీసులు

◆ అరుదైన ఘటనకు పోలీసుల దర్యాప్తు



**కూకట్‌పల్లి, జూన్ 24 (నవభూమి ప్రతినిధి):** కొనుగోలు చేసిన పాల ప్యాకెట్ పాడైపోవడంతో పోలీస్ స్టేషన్ మెట్ల ఎక్కాడు ఓ వినియోగదారుడు. దీంతో ఫిర్యాదు నమోదు కావడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇది సాధారణంగా చోటుచేసుకునే ఘటనల మాదిరిగా కాకుండా, వినియోగదారుల ఆరోగ్యంపై ముప్పుగా మారే సంఘటనగా పోలీసు అధికారులు ఈ కేసును తీసుకున్నారు. కూకట్‌పల్లి మరినా స్కైస్‌కి చెందిన రాములు అనే వ్యక్తి తన కుటుంబ అవసరాల కోసం రత్నదీప్ సూపర్ మార్కెట్ నుంచి హెరిటేజ్ టోన్డ్ మిల్క్ ప్యాకెట్ ను కొనుగోలు చేశాడు. అది పాడై ఉండటాన్ని గమనించారు. టీ తయారు చేసేందుకు పాల ప్యాకెట్‌ను తెరిచిన వెంటనే దుర్వాసన రావడం, మరిగించిన తర్వాత కూడా పాలు పూర్తిగా పాడై ఉండడం చూసి ఆందోళన చెందాడు. ఈ విషయమై అదే సూపర్ మార్కెట్‌ను సంప్రదించగా, మాకు సంబంధం లేదు అంటూ నిర్లక్ష్యంగా స్పందించారని రాములు వాపోయారు. దీంతో ఆయన, సంబంధిత పాల ప్యాకెట్‌ను భద్రంగా ఉంచి కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇది కేవలం ఒక వినియోగదారుని సంబంధించిన విషయం కాదని, కచ్చితంగా ఆరోగ్యానికి ముప్పు కలిగించే అంశమని బాధితుడు స్పష్టం చేశారు. సరఫరా సంస్థ, రిటైల్ స్టోర్ సిబ్బందిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు. ఈ నేపథ్యంలో కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఇది సాధారణంగా వచ్చే కేసుల రూపంలో కాకుండా, వినియోగదారుల ఆరోగ్యాన్ని పరిగణలోకి తీసుకుని అన్ని కోణాల్లో విచారణ చేపడతామని పోలీసులు వెల్లడించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ దృష్ట్యా ఈ ఘటన ప్రత్యేకంగా నిలిచే అవకాశం ఉంది. సాధారణంగా పాడైన వస్తువుల గొడవలు వచ్చినప్పుడు వాద ప్రతి వాదాలు జరిగి చల్లబడిపోతాయి కానీ ఇప్పుడు పాడైన పాలపై పోలీసులు కేసు నమోదు చేయడం, విచారణ మొదలవడం ఆసక్తికర పరిణామంగా మారింది. ఈ ఘటన నేపథ్యంలో పాలు సరఫరా చేసే సంస్థలు, రిటైల్ దుకాణాలు మరింత అప్రమత్తంగా ఉండే అవకాశం కనిపిస్తోంది. ఇటీవలి కాలంలో పలు సంస్థలకు చెందిన పాల ప్యాకెట్లపై దుర్వాసన రావడం వంటి ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఈ ఘటన అధికారుల



దృష్టిని ఆకర్షించేలా మారింది. ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే అంశాలపై సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# సమాజ సేవ చేయడమే రాజకీయం

◆ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

◆ "ప్రజల కథే నా ఆత్మకథ" పుస్తకాలు పంపిణీ

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 24:** సమాజం కోసం పనిచేయడమే రాజకీయమని, రాజకీయాల్లోకి వచ్చేవారు నైతిక విలువలతో సేవా దృక్పథం అలవర్చుకోవాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సూచించారు. తన ఆత్మకథ ఆధారంగా రాసిన "ప్రజల కథే నా ఆత్మకథ" పుస్తకానికి సంబంధించిన ధన్యవాదాల సమావేశం శేరిలింగంపల్లిలోని దీప్తిశ్రీ నగర్‌లో మంగళ వారం నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకుడు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ దత్తాత్రేయ, శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నాయకులతో



కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. అజాత శత్రువు అయిన బండారు దత్తాత్రేయ స్వహస్తాలతో రూపొందించిన వారి ఆత్మకథ పుస్తకాన్ని అందుకోవడం ఆనందదాయకం అని అన్నారు. ఒక ప్రజా నాయ



కుడి భావజాల పునాదిని, జీవన పోరాటాన్ని, దేశాభివృద్ధిపై ఆయన దృక్పథాన్ని సమగ్రంగా వివరించిన ఈ ఆత్మకథ పుస్తకం భవిష్యత్ నాయకులకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు మల్లారెడ్డి, మాధవరం కాంతారావు, కొరదల నరేష్, శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ కర్లపూడి రాఘవేంద్రరావు, జిల్లా, నియోజవర్గ, డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సర్కార్‌కు ధన్యవాదాలు తెలుపుతూ సంబురాలు

**ఖమ్మం రూరల్, నవభూమి, జూన్ 24 :** ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర మంత్రులకు మంగళవారం మండలంలోని పల్లెగూడెం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతన్నల మన్ననలను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి, తొమ్మిది రోజుల వ్యవధిలోనే 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేసింది. అంటే ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికే దక్కుతుందని పలువురు నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి, అలాగే తెలంగాణ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మద్ది మల్లారెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి, బండి జగదీష్, తేజవత్ పంతులు నాయక్, తోట వీరబద్రం, మద్ది వీరారెడ్డి, కేతినేని వేణు, మొక్క శేఖర్ గౌడ్, బండి మల్లికార్జున్, గునిగంటి సురేష్, రవికుమార్, దండ్యాల వెంకటేశ్వర్లు, నాగండ్ల శ్రీనివాస్, లింగ శ్రీనివాస్, బానోత్ రాములు, కీమా, సుదర్శన్, రవి తదితరులు పాల్గొన్నారు.

